# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – III

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – II (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచన: మీకిచ్చిన 2 గంటల 45 నిమిషాల సమయంలో 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి, 2.30 గంటలు జవాబులు రాయడానికి కేటాయించారు.

సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30

### సెక్షన్ – I

సూచన: కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4 × 1 = 4

1. శాంతి పట్ల తన నిబద్ధతను చాటేందుకు నెహ్రూ పంచశీల సూత్రాలను ప్రతిపాదించాడు. వాటిలోని రెండు సూత్రాలను రాయండి.

2. భారత రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన మౌలిక ఆదర్శాలను తెలపండి.

3. కింది పట్టికను చదివి ప్రశ్నకు జవాబు రాయండి.

| | |
|---|---|
| సమాచార హక్కు చట్టం | 2005 |
| న్యాయసేవల ప్రాధికార సంస్థ (సవరణ) చట్టం | 2002 |
| సమాచారాన్ని పొందడానికి చెల్లించే నామమాత్రపు రుసుము | రూ.5 – 10 |

ప్రశ్న: మనం సమాచారాన్ని ఎలా పొందవచ్చు?

4. రెండో ప్రపంచ యుద్ధానికి హిట్లర్ ప్రధాన కారకుడైనప్పటికీ అతనిలోని ఏ లక్షణాల పట్ల జర్మన్ ప్రజలు ఆకర్షితులయ్యారు?

### సెక్షన్ – II

సూచన: కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి. 5 × 2 = 10

5. వియత్నాంలో రైలు మార్గాలను, కాలువలను ఫ్రెంచి వారు ఎందుకు అభివృద్ధి చేశారు?

6. కింది పట్టికను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

**1980 నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు**

| నేషనల్ ఫ్రంట్ 1989 - 1990 | యునైటెడ్ ఫ్రంట్ 1996 - 1998 | నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 1998 - 2004 |
|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు<br>జేడీ, డీఎంకే, ఏజీపీ, టీడీపీ, జమ్మూ-కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జేకేఎన్‌సీ) | అధికారంలో ఉన్న పార్టీలు<br>జేకేఎన్‌సీ, టీడీపీ, టీఎంసీ, సీపీఐ, ఏజీపీ, డీఎంకే, ఎంజీపీ | అధికారంలో ఉన్న పార్టీలు<br>జేడీయూ, ఎస్‌ఏడీ, ఏఐఏడీఎంకే, జేకేఎన్‌సీ, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతాదళ్, శివసేన |
| మద్దతిచ్చిన పార్టీలు<br>సీపీఎం, సీపీఐ, బీజేపీ | మద్దతిచ్చిన పార్టీ<br>సీపీఎం | మద్దతిచ్చిన పార్టీ<br>టీడీపీ |

ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతిచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచూ అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొన్నారు.

ప్రశ్నలు: ఎ) సంకీర్ణ ప్రభుత్వాలు అంటే ఏమిటి?

బి) రెండు జాతీయ పార్టీలు, రెండు ప్రాంతీయ పార్టీలను రాయండి?

7. కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలను రాయండి.




ప్రశ్నలు: ఎ) ఈ పటం ఏ దేశానికి సంబంధించింది?

బి) A, B లు సూచించిన ప్రాంతాల్లో ఏ జాతుల వారు నివసిస్తున్నారు?

8. గాంధీజీలో మీకు నచ్చిన ఆదర్శాలేమిటి?

9. కింది గ్రాఫ్‌ను గమనించి, ప్రశ్నలకు జవాబులు రాయండి.




**రేఖాచిత్రం**

1950, జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చినరోజు నుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.

ప్రశ్నలు: ఎ) ఏయే సంవత్సరాల్లో రాజ్యాంగ సవరణలు ఎక్కువగా జరిగాయి?

బి) రాజ్యాంగ సవరణ ప్రక్రియను వివరించండి.

## సెక్షన్ – III

**సూచనలు: i) కింది వాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో జవాబులు రాయండి.**

**ii) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) ఉంటుంది.** **4 × 4 = 16**

10. రెండో ప్రపంచ యుద్ధానికి కారణాలను తెలపండి.

(లేదా)

భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏ విధంగా వెనక్కి తీసుకుపోయింది?

www.eenadupratibha.net

**11.** ఫ్యూడల్ భూస్వాములు, రాజులు, పెట్టుబడిదారులు వంటి దోపిడీదారులు లేని దేశాన్ని నిర్మించడానికి ఒక బృహత్ ప్రయోగం మొదలైంది. ఆధునిక, పారిశ్రామిక సమాజాన్ని నిర్మిస్తూనే అసమానతలు, పుట్టుక, లింగం, భాష వంటి ప్రాతిపదికన వివక్షత లేని సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు యు.యస్.యస్.ఆర్. ప్రయత్నించింది. లెనిన్, స్టాలిన్‌లు ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల రష్యాలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. వ్యాఖ్యానించండి.

**(లేదా)**

'సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగుపరచడం, పర్యవేక్షించడం సాధ్యమవుతుంది' దీనిపై మీ అభిప్రాయాలు తెలపండి.

**12.** భోపాల్ గ్యాస్ దుర్ఘటన లాంటి నేపథ్యంలో నిరసనలు, ఉద్యమాలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఎలా సమీకరిస్తారో తెలపండి.

**(లేదా)**

భారతదేశం రెండుగా విడిపోయి పాకిస్థాన్ ఏర్పడటం సరైందే అని మీరు భావిస్తున్నారా?

**13.** కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

1) ఆస్ట్రియా

2) ఎర్ర సముద్రం

3) జపాన్

4) బ్రెజిల్

జ:




www.eenadupratibha.net

**(లేదా)**

1) ఫిలిప్పైన్స్ దీవులకు దక్షిణంగా ఉన్న దీవులు

2) అమెరికా 1971లో అణుపరీక్షలు జరిపిన ప్రాంతం

3) పోలెండ్

4) న్యూజిలాండ్

జ:



సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 5

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

## సెక్షన్ – IV

| కాలపట్టిక | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 |

**14.** మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ( )

A) హిట్లర్ పోలెండ్‌పై దండెత్తడం B) జపాన్ పెరల్ హార్బర్‌పై దాడి చేయడం

C) అమెరికా వియత్నాంపై కాల్పులు జరపడం D) ఫెర్దినాండ్‌ను ఒక సెర్బియన్ ఉన్మాది చంపడం

**15.** వర్సయిల్స్ ఒప్పందంలో తీవ్రంగా నష్టపోయిన దేశం. ( )

A) ఇటలీ B) జర్మనీ C) జపాన్ D) ఆస్ట్రియా

**16.** రెండో ప్రపంచ యుద్ధ నీడలో జర్మనీ మానవ మారణ హోమంలో ఎవరిని చంపారు? ( )

A) యూదులు B) జిప్సీలు C) పోలిష్ పౌరులు D) అందరూ

**17.** వియత్నాం టీచర్లు పాఠాలు ఎలా చెప్పేవారు? ( )

A) పాఠ్యాంశాలను గుడ్డిగా అనుసరించలేదు B) పాఠ్యాంశాలను మార్చేసేవారు

C) ఫ్రెంచి ప్రభుత్వాన్ని విమర్శించే వారు D) అన్నీ

**18.** పర్యావరణ వాది ( )

A) కెన్ సారో వివా B) ఇరోం షర్మిలా C) అజికివే D) మకావే

**19.** స్వాతంత్ర్య పోరాటానికి భారత జాతీయ సైన్యాన్ని తయారు చేసింది ( )

A) సర్దార్ వల్లభాయ్ పటేల్ B) గోపాలకృష్ణ గోఖలే C) సుభాష్ చంద్రబోస్ D) మహాత్మా గాంధీ

**20.** రాజ్యాంగాన్ని ఆమోదించిన సంవత్సరం ( )

A) 1949 B) 1950 C) 1951 D) 1952

**21.** భారత రాజ్యాంగంలో కొన్ని అంశాలను సవరించడానికి వీలు లేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన కేసు... ( )

A) గోలక్‌నాథ్ కేసు B) ఓబులాపురం కేసు

C) బోఫోర్స్ కేసు D) కేశవానంద భారతి కేసు

**22.** అలీనోద్యమ నిర్మాతలు ( )

A) భారతదేశం, ఇండోనేషియా B) ఈజిప్టు, యుగోస్లేవియా

C) ఎ, బి D) ఏదీకాదు

**23.** హరిత విప్లవం దేనికి సంబంధించింది? ( )

A) ఆహారోత్పత్తి పెంచడం B) రొయ్యలు, చేపల ఉత్పత్తి, పెంచడం

C) పాల ఉత్పత్తిని పెంచడం D) అన్నీ

**24.** ప్రచ్ఛన్న యుద్ధం అంటే ( )

A) మాటల యుద్ధం B) ప్రచార యుద్ధం

C) నిజమైన పోరు ఉండనిది D) అన్నీ

**25.** యూదులు పాలస్తీనాని ఏ విధంగా పరిగణిస్తారు? ( )

A) పవిత్ర భూమి B) వాగ్దత్త భూమి C) జన్మభూమి D) స్వర్గ భూమి

**26.** పర్యావరణ ఉద్యమంగా 'చిప్‌కో' ఉద్యమం గుర్తింపు పొందడానికి కారణం. ( )

A) మొక్కలను పెంచడం B) సహజవనరులను కాపాడటం

C) అడవులను తరిగి పోకుండా చూడటం D) నదీ జలాలను కలుషితం కాకుండా చూడటం

**27.** దూబగుంటలోని మహిళలు దేనికి వ్యతిరేకంగా పోరాడారు? ( )

A) ఆనకట్ట నిర్మాణం B) పోలీసుల వేధింపులు

C) మద్యపానం D) అడవుల నరికివేత

**28.** అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉంది? ( )

A) లండన్ B) హేగ్ C) జెనీవా D) పారిస్

**29.** భారత్ – చైనాల సరిహద్దు రేఖ ( )

A) మెక్ మోహన్‌రేఖ B) డ్యూరాండ్ రేఖ

C) వాస్తవాధీన రేఖ D) ఏదీకాదు

**30.** 'ఏజెంట్ ఆరంజ్' అనేది ( )

A) శీతల పానీయం B) మొక్కల్ని చంపే విషపదార్థం

C) పడవ పేరు D) ప్రమాదకరమైన బాంబు

**31.** అంతరిక్షంలో ప్రయాణించిన మొదటి వ్యక్తి. ( )

A) నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ B) మౌంట్ బాటెన్

C) హిల్లరీ D) యూరీ గగారిన్

**32.** తమ అణ్వాయుధాలను తగ్గించు కోవడానికి 'స్ట్రాటెజిక్ ఆర్మ్స్ రిడక్షన్ ట్రీటీ' పై సంతకాలు చేసిన దేశాలు. ( )

A) అమెరికా, జర్మనీ B) అమెరికా, ఫ్రాన్స్

C) అమెరికా, యు.ఎస్.ఎస్.ఆర్. D) అమెరికా, చైనా

### పార్టు - B జవాబులు

**14-D; 15-B; 16-D; 17-D; 18-A; 19-C; 20-A; 21-D; 22-C; 23-A; 24-D; 25-B; 26-C; 27-C; 28-B; 29-A; 30-B; 31-D; 32-C.**

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**

www.eenadupratibha.net